ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 09-12-2025 పేజీలు : 09

# 'గుర్తు'ంటేనే గెలుపు

- బ్యాలెట్‌పై కనిపించని అభ్యర్థుల పేర్లు, ఫొటోలు
- దీంతో అభ్యర్థులకు తప్పని గుర్తుల గుబులు
- సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్‌పై నోటా
- నమూనా బ్యాలెట్ పత్రాలతో ప్రచార జోరు



వరంగల్, డిసెంబరు 8

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎంపై గుర్తులతో పాటు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉంటాయి. కానీ పంచాయతీ ఎన్నికల్లో మాత్రం అభ్యర్థుల పేర్లు, ఫొటోలు బ్యాలెట్ పత్రాలపై కనిపించవు. కేవలం గుర్తులు మాత్రమే ఉంటాయి. ఓటు వేయాలనుకున్న అభ్యర్థి గుర్తు ఏదనేది ఓటర్లు మరిచిపోతే అంతే సంగతి. ఒకరికి వేయాల్సిన ఓటు మరొకరికి పడుతుంది. ఫలితంగా అభ్యర్థుల జాతకాలు తలకిందులయ్యే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తు ఓటర్లకు గుర్తుండేలా ప్రచారం సాగిస్తున్నారు. పల్లెల్లో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఇప్పటికే తొలి విడత జరిలో నిలిచిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు కేటాయించిన గుర్తులతో ప్రచారం హెూరెత్తిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల భవితవ్యం వారికి కేటటాయించిన గుర్తులపైనే ఆధారపడి ఉంది. తమకు కేటాయించిన గుర్తులను ప్రజల మనస్సులో ముద్రపడేలా ఎవరు ప్రచారం చేస్తారో వారికే విజయావకాశాలు అధికంగా ఉంటాయి. సులువుగా గుర్తుంచుకునే గుర్తులు వచ్చిన అభ్యర్థులకు ఇతర అభ్యర్థులకంటే విజయావకాశాలు ఎక్కువే. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఏవీ బ్యాలెట్ పత్రాలపై ఉండవు. ఒక్క గుర్తులు మాత్రమే ఉంటాయి. పార్టీలకు సంబంధం లేని స్వతంత్ర గుర్తులు మాత్రమే అభ్యర్థులకు కేటాయించారు. ఆయా పార్టీల మద్దతుతో ఈ ఎన్నికలు జరుగుతున్నా బరిలో ఉన్న అభ్యర్థులు మాత్రం పార్టీలకు సంబంధంలేని గుర్తులతోనే ఓటర్ల వద్దకు వెళ్లాల్సిందే. రాష్ట్రఎన్నికల సంఘం సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తుల చొప్పున కేటాయించింది. ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులనే రిటర్నింగ్ అధికారులు అభ్యర్థులకు కేటాయించారు. అభ్యర్థులకు తెలుగు అక్షర మాల ప్రకారం గుర్తులు కేటాయించారు. షెడ్యుల్ విడుదలైన తరువాత వ్యక్తిగతంగా ప్రచారం చేసిన అభ్యర్థులు రిటర్నింగ్ అధికారులు కేటాయించిన గుర్తులతో ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులు తమ గుర్తులను ఓటర్ల మనసులో గుర్తిండిపోయేలా ప్రచారం చేస్తేనే విజయావాకాశాలు ఉంటాయి. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన తరువాత తాము ఓటు చేయాలనుకున్న అభ్యర్థి గుర్తు గుర్తుకు రాకపోతే ఎవరికో వేయాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతాయి. ఇదిలా ఉంటే ఒకే పోలికతో పలు గుర్తులు ఓటర్లను తికమక చేసే అవకాశాలు ఉన్నాయి. పలక, నల్లబోర్డు, మంచం ఒకేలాగా ఉండడంతో ఓటర్లు ఇబ్బంది పడే అవకాశం ఉంది.

# మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది

- గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి
- గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాలి
- ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి ఆగిపోతుంది
- అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు
- డబ్బులు, మద్యానికి ఆశపడవద్దు-.గ్రామాన్ని ఆగం చేసుకోవద్దు
- గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి
- ఏటూర్ నాగారం గ్రామ పంచాయతీలో
- బీసీ బిడ్డ గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలీ
- రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



ఏటూర్ నాగారం డిసెంబర్ 08 ప్రజా జ్యోతి :
మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందిగ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలినీరాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని కొండాయి గ్రామంలో మంత్రి సీతక్క పర్యటించారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఏటూర్ నాగారం స్థానిక బీసీ బిడ్డ గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలీనీ స్థానిక ఏటూర్ నాగారం ప్రజలు నాయకులకు రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.

మిగతా 2లో...

## డ్రైన్‌ల నిర్మాణం తర్వాతే
# రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో అభివృద్ధి పనుల తీరుపై సమీక్ష

8 లో..



# మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది

- గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి - గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాలి
- ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి ఆగిపోతుంది. - అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు
- డబ్బులు, మద్యానికి ఆశపడవద్దు-.గ్రామాన్ని ఆగం చేసుకోవద్దు. - గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి
- ఏటూర్ నాగారం గ్రామ పంచాయతీలో - బీసీ బిడ్డ గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలీ
- రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం డిసెంబర్ 08 ప్రజా జ్యోతి :**
మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందిగ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలినీరాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని కొండాయి గ్రామంలో మంత్రి సీతక్క పర్యటించారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఏటూర్ నాగారం స్థానిక బీసీ బిడ్డ గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలీనీ స్థానిక ఏటూర్ నాగారం ప్రజలు నాయకులకు రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంతో పాటు ఆయా ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్. వార్డు సభ్యుల ను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క మాట్లాడుతూ,గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, మంత్రి సీతక్క అందుబాటులో ఉంటారూ గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు. మంత్రి . సీతక్క దగ్గరకు రాలేరూని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అబాకస్ స్టేట్ లెవెల్ కు ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని ఎంపిక



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 8:**
ప్రఖ్యాత ఎన్జీవో సంస్థ విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ వారు అంకగణిత సమస్యలను క్యాలిక్యులేటర్, కంప్యూటర్ వంటి పరికరాలు లేకుండా అవలీలగా సాధించడానికి అబాకస్ అనే పూసల చట్రం ద్వారా విద్యార్థులకు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపించడానికి ప్రతి ఏటా మండల, జోనల్, రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం పరకాల సి,హెచ్,స్ గ్రౌండ్ యందు జరిగిన జోనల్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్లో ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని పి.కృతిక శ్రీ (ఐదవ తరగతి) పాల్గొని మొదటి బహుమతి సాధించి స్టేట్ లెవెల్ కు ఎంపికయ్యారు,ఈ సందరరేగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మరియు పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## బిజెపి పార్టీ అభ్యర్థిగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్న

**వల్లే రమేష్ కు పార్టీకి ఎలాంటి సంబంధం లేదు**

**మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ వెల్లడి**



**నల్లబెల్లి/ డిసెంబర్ 8( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) క్రమశిక్షణా రాహిత్యంపై కఠిన చర్యలు తీసుకుంది. గత కొన్ని రోజులుగా పార్టీకి దూరంగా ఉంటూ, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై వల్లె రమేష్ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ తెలిపారు.ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నాగరాజుపల్లి బీజేపీ పార్టీ అభ్యర్థిగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్న వల్లె రమేష్కు పార్టీకి ఎటువంటి సంబంధం లేదని వినయ్ గౌడ్ స్పష్టం చేశారు.పార్టీ అధికారికంగా నిర?యించిన నాగరాజుపల్లి గ్రామ బీజేపీ అభ్యర్థులు వల్లె మల్లమ్మ. పర్వతాలు లని ఆయన పునరుదౌటించారు. ఈ విషయాలను ప్రజలు పార్టీ కార్యకర్తలు గమనించి సహకరించవలసిందిగా మండల అధ్యక్షుడు వినయ్ గౌడ్ కోరారు.

## ఉప సర్పంచ్ పదవికి ఫుల్ డిమాండ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పదవికి కూడా తీవ్ర డిమాండ్ నెలకొంది. ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి విడత డిసెంబర్ 11,రెండవ విడత డిసెంబర్ 14,మూడవ విడత డిసెంబర్ 17న ప్రభుత్వం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది.కాగా పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కలిసి రాని చోట్ల,వార్డు మెంబర్గా గెలిచి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవాలని సర్పంచ్ కావాలనుకునే ఆశావాహులు ప్రయత్నిస్తున్నారు.గ్రామ పంచాయతీ నిధులు,బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్,గ్రామ పంచాయతీ సెక్రటరీతో పాటు ఉప సర్పంచ్కు సైతం 'జాయింట్ చెక్ పవర్' ఉండటమే దీనికి ప్రధాన కారణం.మేజర్ గ్రామ పంచాయతీలలో ఈ పదవి కోసం రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసేందుకు కూడా వెనకాడడంలేదు.ఎస్సీ,ఎస్టీతో జనరల్ రిజర్వేషన్ ఉన్న స్థానాల్లోనూ పోటీ ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.అటు ఇతర వార్డు మెంబర్ల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.వార్డు సభ్యులను తమ వైపు తిప్పు కోవడానికి భారీగా నగదు ఆఫర్లు కూడా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.



## అంతర్ విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని

**వరంగల్ సిటీ, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):**
అంతర్ విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో ఈనెల 09వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ పోటీలో సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రి వరంగల్ తూర్పు కళాశాల నుండి ఏం నందిని ఎంపీసీ సెకండ్ ఇయర్ విద్యార్థిని ఎంపిక అయింది. ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి రాధిక, వ్యాయామ అధ్యాపకురాలు డా. ఎన్ పద్మ మరియు కళాశాల అధ్యాపకులందరూ నందిని ని అభినందించారు.



# ఎన్నికల మార్గదర్శకాలు తప్పక పాటించాలి

**- జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు ప్రశాంత్ కుమార్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్**

**- రెండవ విడత పోలింగ్ సన్నద్ధతపై అధికారులకు శిక్షణ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో పోలింగ్ అధికారులు,సహాయ పోలింగ్ అధికారులకు(పిఓలు,ఏపీఓలు)సోమవారం జడ్పీహెచ్ ఎస్ మల్లంపల్లి,జడ్పీ హై స్కూల్ ములుగు,జడ్పీ హై స్కూల్లలో వేరువేరుగా ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు ప్రశాంత్ కుమార్ సందర్శించి ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు,మార్గదర్శకాల ను అధికారులు తప్పకుండా పాటించాలని సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ నియమ నిబంధనలు క్షుణ?ంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా,నిష్పక్షపాతం గా సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు.మూడు విడతలుగా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో రెండవ విడత పోలింగ్ ఈ నెల 14న జరగనుంది.ఈ పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తిచేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకుసకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని,ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు,వారికి కేటాయించిన గుర్తులతో పాటు నోటా సింబల్ ను తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన అన్నారు.అనంతరం ఎంపిడిఓ వెంకటాపూర్ కార్యాలయంలో బ్యాలెట్ పేపర్లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ పరిశీలించారు.ఈసందరరేగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుసంపత్‌రావు,ఎంపిడిఓలు,ఎంపిఓలు,ఆర్ఓలు,ఏఆర్ఓలు ,పిఓలు,ఏపి ఓలు తదితరులున్నారు.



# సాధారణ పరిశీలకులు, కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్




**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో మొదటి విడత 3వ ర్యాండమైజేషన్, రెండవ విడత 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నియమావళి ననుసరించి ఎన్నికల పి ఓ., ఓ.పీ.ఓ ల ర్యాండమైజేషన్ జరిగింది. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు బాల మాయాదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఎన్నికల ఖర్చుల పరిశీలకులు సునయన చౌహాన్, నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని మొదటి విడతలో పర్వతగిరి, వర్ధన్నపేట రాయపర్తి, రెండవ విడతలో గీసుగొండ, దుగ్గొండి, నల్లబెల్లి, సంగెం మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, పి.ఓ., ఓ.పీ.ఓ లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని మొదటి విడత లో గల 85 గ్రామ పంచాయతీలు 731 వార్డు స్థానాలకు, రెండవ విడత లో 114 గ్రామ పంచాయతీలు, 984 వార్డులకు గాను ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, పి.ఓ.,లను ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగింది. ఇందులో మొదటి విడతలో 1975 లో పి.ఓ.877,ఓ పి.ఓ లు 1098 పోలింగ్ సిబ్బందిని, రెండవ విడతలో 2568 లో పి ఓ.1181లు,ఓ పి ఓ లు గా 1387 పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, డీఈవో రంగయ్య నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి గేమ్స్ లో జాకారం గురుకుల విద్యార్థుల ప్రతిభ

**- అభినందించిన ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా స్థాయి గేమ్స్ లో జాకారం గురుకుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచడంతో జాకారం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అభినందించారు.సోమవారం పిఎంశ్రీ జిల్లా స్థాయి గేమ్స్, అథ్లెటిక్ పోటీలలో అదుతేమైన ప్రతిభను జాకారం గురుకుల విద్యార్థులు కనపరిచారు. అండర్ 17 కబడ్డీలో మొదటి స్థానం,వాలీబాల్ లో మొదటి స్థానం,ఖోఖోలో మొదటి స్థానం,పుట్ బాల్ లో మొదటి స్థానం సాధించి డిఈఓ సిద్ధార్థ్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందుకున్నారు.అథ్లెటిక్ విభాగంలో కూడా లాంగ్ జంప్ లో ఏ.రాంచరణ్,గోల్డ్ మెడల్ షాట్ పుట్ లో కాంస్య పతకం సాధించాడు.100 మీ. పరుగులో ఎన్.చరణ్ కాంస్య పతకం సాధించి ఓవరాల్ జిల్లా ఛాంపియన్ గాగా నిలిచారు.అన్ని క్రీడలలో తమ జాకారం గురుకుల విద్యార్థులు మొదటి బహుమతులు సాధినందుకు పిడి వెంకటరెడ్డి,పిఇటి చంద్ర మౌళిని ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లుఅభినందించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పిఈటి,పిడిలు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

# మొదటి విడత మండలాల్లో పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు ఉండాలి

**ఎంపీడీవోలతో వీడియో కానారేన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**శిక్షణకు హాజరు కాని ప్రిసైడింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ**



**హనుమకొండ డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లాలో ఈ నెల 11న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలు నుండి భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ ఎంపీడీవోలతో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఆయా మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమం, పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, గ్రామపంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, బడ్జెట్, తదితర అంశాలను భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ ఎంపీడీవోలు వీరేశం, విజయ్ కుమార్, బాబు లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కోసం ఈ మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద కౌంటర్లు, టెంట్లు, సైన్ బోర్డులు, పోలింగ్ జరిగే 11వ తేదీన పోలింగ్ కేంద్రాలలో నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద టీవోటీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ ను సరిచూసుకోవాలన్నారు.ఆయా మండలాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి నిర్వహించిన శిక్షణకు హాజరు కాని ప్రిసైడింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు ప్రిసైడింగ్ అధికారులుగా కేటాయించబడి శిక్షణ కార్యక్రమానికి పలువురు హాజరు కాకపోవడంపై షోకాజ్ నోటీస్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల ప్రత్యేక అధికారులు అనసూయ, శ్రీనివాసులు, నరసింహస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బందితో సబ్ సెంటర్ల వారిగా రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఎన్సీడీ కార్యక్రమం పైన రివ్యూ చేసి రిజిస్టర్లు పరిశీలించి పేషంటు ఫాలోఅప్ సేవలను పరీక్షించారు. టీబీ వ్యాధి పట్ల వ్యాధి గుర్తింపు, పరీక్షల నిర్వహణ, అందుతున్న చికిత్స తీరును పరిశీలించారు. సాధారణ ప్రసవాల సంఖ్యను పిహెచ్సిలో పెంచాలని అందుబాటులో ఉన్న సదుపాయాలతో సిబ్బంది సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ



కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ హరిక ృష?, భారతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):** జిల్లాలో డిసెంబర్ 11, 14, 17 వ తేదీలలో మూడు దశలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, వార్డ్ సభ్యుల ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఆయా తేదీలలో స్థానిక సెలవుగా ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు, కలెక్టర్ కు దత్తత చేయబడిన అధికారాల మేరకు జిల్లాలో సర్పంచ్ లు, వార్డ్ సభ్యుల స్థానాలకు పోలింగ్ జరుగు ఆయా ప్రదేశాలలో వివిధ ప్రభుత్వ, ఉద్యోగులకు సాధారణ సెలవు, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు




తెలిపారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కావున ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియెగించుకోవాలనికలెక్టర్ కోరారు. ఎన్నికలకు నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఎన్నికలకు సంబంధించిన కార్య కలాపాల కోసం ఉపయోగించే ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థ భవనాలు, ఇతర భవనాల మొదలైన వాటికి పోలింగ్ రోజు, ముందు రోజు, అంటే మొదటి విడతలో ఈ నెల 10, 11 వ తేదీల్లో, రెండో విడతలో ఈ నెల 13, 14 తేదీల్లో, మూడవ విడతలోఈ నెల 16, 17 తేదీల్లో స్థానిక సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.

# రైతులను దోసుకుంటున్న ఐకేపీ సెంటర్ నిర్వాహకులు రైస్ మిల్లర్ల యాజమానులు

## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్

టేకుమట్ల,చిట్యాల, మొగుళ్లపల్లి,రేగొండ మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ఐకెపి సెంటర్ నిర్వాహకులు మ్యాచరు,తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారు అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్ అన్నారు.వారు మాట్లాడుతూ ఒక బస్తాకు నాలుగు కిలోల నుండి 5 కిలోల వడ్లను దౌర్జన్యంగా రైతులను బెదిరిస్తూ తీస్తున్నారని సదరు రైస్ మిల్లర్ల ఓనర్లతో కుమ్మక్కైన ఐకేపీ నిర్వాహకులు రైతులను మోసం చేస్తున్నారని ముఖ్యంగా టేకుమట్ల, చిట్యాల,మండలాలలోని రైస్ మిల్లర్ల యజమానులు చెప్పిందే వేదంగా ఐకెపి సెంటర్ నిర్వాహకులు నడుచుకుంటున్నారని జిల్లా వ్యవసాయ సంబంధితఅధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడము వారి అక్రమాలకు




అడ్డులేకుండా పోతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పంట గిట్టుబాటు ధర బోనస్ లు వారు తీసే తరుగులోనే పోతుందని రైతులు ఎవరైనా ప్రశ్నిస్తే ఐకెపి సెంటర్ నిర్వాహకులు మ్యాచరుకు రావట్లేదని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.జిల్లా సంబంధితఅధికారులు వెంటనే స్పందించాలని అదేవిధంగా సీసీఐ పత్తి కొనుగోళ్ల విషయంలో కూడ ఇదే ధోరణి అవలంబిస్తున్న సంబంధితనిర్వాహకులపై వెంటనే ప్రభుత్వం జిల్లా అధికారిక యంత్రంగాం స్పందించాలని లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం వ్యవసాయ సంబంధిత డైరెక్టర్ కి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు సాక్షాధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి, ఏసీపీ సతీష్ బాబు,

**శాయంపేట డిసెంబర్ 8 ప్రజా జ్యోతి :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పరకాల ఏసిపి సతీష్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్లో సైబర్ క్రైమ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఏసిపి మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న సైబర్ నేరలను ద ృష్టిలో ఉంచుకొని వరంగల్ కమీషనరేట్ ఎలాగైనా జరుగుతున్న నేరలను ఆపాలనే ఉద్దేశ్యం తో సైబర్ సారధి 1930 నంబర్ తో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందన్నారు. దీనిపై ప్రతి ఒక్కరికి తెలిసేలా అవగాహనా కల్పించడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, ఫ్రాడ్ లింక్స్ మరియు ఓటీపీ షేరింగ్




ఇలాంటి నేరాలు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని జాగ్రత్త ఉండాలన్నారు. ఇలాంటి రాంగ్ ఫోన్ కాల్స్ కి మరియు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పమని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటామని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ సీఐ గోపి,శాయంపేట సీఐ రంజిత్ రావ్ ,ఎస్సై పరమేశ్వర్, సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన

**చిట్యాల( ప్రజా జ్యోతి) డిసెంబర్ 8,**స్థానిక మోడల్ స్కూల్ లో సోమవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ హేమలత హాజరయ్యారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత



సమాజంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి వివరించారు. ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియాలో జరిగే నేరాలు అపరిచిత వ్యక్తుల పట్ల తగు జాగ్రత్త లను విద్యార్థులకు తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.?అనంతరం, సైబర్ నేరాల పట్ల తాము జాగ్రత్తగా ఉంటామని, ఇతరులకు అవగాహన కల్పిస్తామని విద్యార్థుల చేత ఆమె ప్రతిజ్ఞ చేయించారు.?ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, రామక ృష?, మహిళా కానిస్టేబుళ్లు మమత, నాగమణి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బంగారు పథకం సాధించిన క్రీడా జ్యోతి

**పలిమెల డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రానికి చెందిన కావేరి జ్యోతి శ్రీలంకలో జరిగిన క్రీడా పోటీలలో బంగారు పతకాన్ని సాధించారు. మారుమూల అటవీ ప్రాంతమైన పలిమెల మండల కేంద్రానికి చెందిన కావేరి బుచ్చయ్య లక్ష్మి దంపతుల కుమార్తె కావేరి జ్యోతి బీద కుటుంబంలో పుట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ బాల్యం నుండి క్రీడా పోటీలలో ముందంజలో ఉంటూ పాఠశాల దశలోనే గ్రామ స్థాయి నుండి మొదలు కొని మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో ఎన్నో పథకాలు సాధిస్తూ భారత్ దేశ స్థాయి పోటీలలో పాల్గొంటూ శ్రీలంకలో జరిగిన మొదటి సౌత్ ఆసియన్ త్రో బాల్ పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించింది. ఆమె విద్యాభ్యాసానికి వస్తే హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతూ ఒకవైపు విద్యలోనూ మరో వైపు క్రీడల్లోనూ ఏ మాత్రం తగ్గకుండా ఎన్నో అవాంతరాలు వచ్చినా ఎదురొడ్డి గెలుపు దిశగా పయనిస్తుంది. క్రీడల్లో బంగారు పథకం సాధించడం తో మండల ప్రజలు ఆనందవ్యక్తం చేస్తూ క్రీడల్లలో జ్యోతి(వెలుగు) లాగ వెలుగుతూ మరెన్నో బంగారు పథకాలు సాధించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు సీఐ పులి రమేష్

**ఎల్కతుర్తి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సోమవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలో పోలీసులు విస్త ృతంగా తనిఖీలు చేపట్టారు. సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే రోడ్డుపై భారీగా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి వాహనాలపై కఠిన తనిఖీలు



నిర్వహించారు. కార్లు ఆటోలు వ్యాన్లు బస్సులు తదితర వాహనాలను ఆపి సవివరంగా దర్యాప్తు చేశారు.ఈ తనిఖీలో ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ వంగర ఎస్సై దివ్య, భీమదేవరపల్లి ఎస్సై రాజు, తదితర పోలీసులు పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కొనసాగిస్తున్నామని సీఐ పులి రమేష్ తెలిపారు. అక్రమంగా నగదు, మద్యం విలువైన వస్తువుల రవాణా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఇలాంటి తనిఖీలు మరింత ముమ్మరం చేయనున్నట్లు సీఐ పులి రమేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్, హెడ్ కానిస్టేబుల్ బక్కయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో ప్రజా సంగమ యాత్రకు ప్రజల భారీ స్పందన

**వజ్ర--బిక్షపతికి విశేష ప్రజాభిమాన వెల్లువ**

**ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**



**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 8:** రేగొండ గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొలెపాక వజ్ర%--%బిక్షపతి చేపట్టిన ప్రజా సంగమ యాత్రకు గ్రామస్థులు భారీగా స్పందిస్తున్నారు. ఎన్నికల తర్ణుణంలో తన ప్రచారాన్ని వేగవంతం చేసిన బిక్షపతి, ప్రతి ఇంటికి సందర్శన చేసి ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకుంటున్నారు. గ్రామాభివ ృద్ధి, ప్రజల అవసరాలు, ఎదురవుతున్న సమస్యలను సమగ్రంగా అవగాహన చేసుకుంటూ, వారి అభిప్రాయాలను శ్రద్ధగా విని ప్రజలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తున్నారు.వజ్ర%--%బిక్షపతి మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధే తన ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. రేగొండను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రహదారుల అభివ ృద్ధి, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం, శుద్ధమైన తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైట్లు, కాలువల నిర్మాణం, సంక్షేమ పథకాల పారదర్శక అమలు, కోతులు%--%కుక్కల బెడద నివారణ వంటి ముఖ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.అంతేకాక, గ్రామంలోని అత్యవసర అవసరాల కోసం తాను ప్రతి సంవత్సరం రూ. 10 లక్షలు వ్యక్తిగతంగా సమకూర్చి గ్రామాభివ ృద్ధికి వినియోగిస్తానని ప్రకటించడం గ్రామ ప్రజల్లో భారీ చప్పట్లను రాబట్టింది. ప్రజల ప్రేమ%--%ఆశీర్వాదాలతో ప్రచారం ఊపందుకుంటోందని ఆయన పేర్కొన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కత్తెర గుర్తుకు ఓటు వేసి తమ అభివ ృద్ధి ప్రయాణానికి బలాన్ని ఇవ్వాలని వజ్ర%--%బిక్షపతి ప్రజలను కోరారు.ప్రచార సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధికి బలమైన నాయకత్వం అత్యవసరమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు సాధించిన పురోగతిని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కదీ అమలు కాలేదని తీవ్ర విమర్శలు చేశారు.అయన మాట్లాడుతూ,"రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పిన హామీ కూడా నిలబెట్టుకోలేదు. చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసగించారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈసారి గ్రామస్థాయిలోనే ప్రజలు తమ ఓటుతో కాంగ్రెస్‌కుతగినబుద్ధిచెప్పాలి"అనిగండ్ర మండిపడ్డారు.గ్రామాభివ ృద్ధి కాంక్షించే ప్రజలు వజ్ర%--%బిక్షపతికి మద్దతు ఇవ్వాలని, ఆయన నాయకత్వంలో రేగొండ మరింత అభివ ృద్ధి సాధిస్తుందని గండ్ర రమణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ ప్రజా సంగమ యాత్రలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువత, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వజ్ర%--%బిక్షపతికి తమ సంపూర? మద్దతును ప్రకటించారు.

# నెక్కొండలో వాహనాలపై కఠిన తనిఖీలు: అక్రమ రవాణాల కట్టడికి చర్యలు



**నెక్కొండ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల మూడో విడత నేపథ్యంలో నెక్కొండ మండలంలో ఎన్నికల నిబంధనలు కఠినతరం చేశారు. ఎన్నికల లా అండ్ ఆర్డర్ బ ృందం చంద్రుగొండ%--%పనికర%--%నెక్కొండ ప్రధాన రహదారి క్రాస్‌రోడ్ వద్ద గట్టి నిఘా ఉంచింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్న ప్రతీ వాహనాన్ని ఆపి, క్షుణ?ంగా తనిఖీ చేస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా అక్రమ రవాణా, మద్యం, నగదు పంపిణీ, మరియు ప్రలోభాల సరఫరా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టే ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ తనిఖీలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఫ్లైన్ స్క్వాడ్ అధికారి డిప్యూటీ తాసిల్దార్ పల్లకొండ రవి, జీపీఓ గాదే అశోక్, పోలీసు కానిస్టేబుల్ టి. రమేష్, ఫోటోగ్రాఫర్ పొన్నం మహేందర్, ఎస్.డి. సాదిక్ వంటి అధికారులు పాల్గొన్నారు. ఎన్నికలు స్వచ్ఛంగా, పారదర్శకంగా, మరియు నిష్పక్షపాతంగా జరిగేందుకు ఈ చర్యలు అత్యంత కీలకమని వారు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు



**పాలకుర్తి డిసెంబర్ 08/ ప్రజా జ్యోతి /** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈఓ పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగినది. దివ్యాంగ విద్యార్థుల ఆటపాటలు పిల్లల అవసరాలు గల ప్రత్యేక బోధనలు, శిక్షణ ఇచ్చి వారిని అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వేదవతి పాల్గొని మాట్లాడుతూ ప్రతి దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి మానసిక ఉల్లాసంతో అన్ని రంగాలలో పోటీపడి మంచి అవకాశాలను పొంది జీవితంలో అభివ ృద్ధి చెందాలని కోరారు. ప్రభుత్వ పథకాలను అంగ వైకల్యాన్ని అధికమించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందించే సేవలను దివ్యాంగులు వినియోగించు కోవాలని అందరి విద్యార్థులతో సమానంగా ఎదిగి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని తెలిపారు. దివ్యాంగుల ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం పండ్లు బిస్కెట్లు చాక్లెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ, ఐఈడి, జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, ప్రధాన ఉపాధ్యాయులు పాయం శోభారాణి, ఇమ్మడి అశోక్, చిదురాల శ్రీనివాస్, ఉపాధ్యా యులు దువ్వ ఇందిర సట్ల విజయేందర్, రాజశేఖర్, తాడూరి రమేష్, ఎమ్మార్సీ సిబ్బంది కిషన్సిబ్బంది కిషన్, సురేష్,అరుణ, మల్లేష్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు..

# క్షయ, ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చాలి

**- డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన ఎంజీఎం అకాడమిక్ హాల్ లో సోమవారం దాప్కో యూనిట్ మరియు టీబి యూనిట్ వరంగల్ సిబ్బందితో సమన్వయ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ టీబీ అలర్ట్ ఇండియా, దాప్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు ఒకదానికి ఒకటి సంబంధము ఉన్నది. ఒక వ్యాధికి గురి అయిన వారు మరో వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి.కాబట్టి జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో క్షయ మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం పై అవగాహన మరియు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్షయ ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు. డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్, క్షయ వ్యాధులకు ముందుగా తగిన పరీక్షలు చేయించుకొని డాక్టర్ల ఆదేశాల ప్రకారము క్రమము తప్పకుండా చికిత్సలు తీసుకున్నట్లయితే వ్యాధులు ఎక్కువ శాతం తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుని అవగాహన కల్పించుకొని చికిత్సలు తీసుకోవాలని కోరినారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి, దీని యొక్క లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, నిరంతర జ్వరము బరువు తగ్గిపోవడం రాత్రి చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం అలసట మరియు ఆడుకోవడానికి శక్తి లేకపోవడం కనిపిస్తాయి అని తెలిపినారు. ఎయిడ్స్ వ్యాధి అపరిచితుల వ్యక్తులతో లైంగిక సంబంధాలు కల్పితమైన సూదులు రక్తమార్పిడి వలన వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపినారు. డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ దాప్కో యూనిట్, టిబి యూనిట్లు సమన్వయముతో పనిచేసి అన్ని జిల్లాలలో వ్యాధిగ్రస్తులు విస్తరించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి మాట్లాడుతూ టిబి ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ మరియు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య ప్రకాష్, సీనియర్ వైద్యాధికారి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, క్షయ యూనిట్, దాప్కో యూనిట్ నియంత్రణ సిబ్బంది, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వెంకటాపురం,డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివ ృద్ధి జరగలేదని ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం గ్రామపంచాయతీలోని పెంకవాగు గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ..రాష్ట్రంలోకాంగ్రెస్‌ప్రజాప్రభుత్వంఏర్పడ్డాకఅనేకసంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నదనిఅన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,వడ్డీ లేని రుణాలు,200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు,అర్హులందరికీ రేషన్ కార్డులు,ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రతి ఓటరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధిని చూసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివ ృద్ధికి పెద్దపీట వేసినట్లు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెంకవాగు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైన్‌ల నిర్మాణం తర్వాతే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో అభివృద్ధి పనుల తీరుపై సమీక్ష**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):** డ్రైన్ ల నిర్మాణం తర్వాతే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో గ్రీవెన్స్ ముగిసిన అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశం లో కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 27 వ డివిజన్ లో సందర్శించిన నేపథ్యంలో వేసిన రోడ్డుపైనే మళ్లీ రోడ్డు వేస్తున్నారని ఇలా చేయడం సరికాదని ,రోడ్డును విస్తరించి, డ్రైన్ ను నిర్మించి, ఆక్రమణ లను తొలగించి రోడ్డు వేస్తున్నామని, అవసరం లేని ప్రాంతాల్లో రోడ్డును వేయవద్దని రోడ్డు ఉండగా రోడ్డు వేయాలని ప్రపోజల్ వస్తే అట్టి అంశాన్ని ప్రత్యేకంగా నమోదు చేయాలని ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. అవసరం మేరకే పనులను చేపట్టాలని రూ.30 కోట్ల వరకు బడ్జెట్ లో అవకాశం ఉందని, రూ.450 కోట్లకు అనుమతులు ఇచ్చామని 10 సం.ల తర్వాత కూడా ప్రభుత్వం అట్టి పనుల తీరును సమీక్షించే అవకాశం ఉంటుందని రోడ్డు వేసే ముందు డ్రైన్ నిర్మించేలా చూడాలని దీని వల్ల ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంటుందని,కొత్త ప్రాంతాల్లో రోడ్డు వేయాల్సిన పరిస్థితి వస్తే ముందుగా డ్రైన్ నిర్మించాలని దీనివల్ల మార్జిన్ లు సెట్ అవుతాయని టెండర్ అగ్రిమెంట్ లు పూర్తయినా అక్కడ రోడ్డు అవసరం లేదు అనిపిస్తే పనులు మొదలు పెట్టకూడదని ఇటీవల కౌన్సిల్ లో సుమారు రూ. 100- 120 కోట్ల పనులకు టెండర్ పిలవాలని నిర?యించడం జరిగిందని అవసరం మేరకే టెండర్ లు పిలవాలని అవసరం లేకపోతే నిలిపివేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్ కు సంబంధించి హియరింగ్ లు ముగిసాయని ఎందుకు ఆర్డర్లు ఇవ్వలేదని గత వారం ముగిసిన హియరింగ్ లకు కూడా ఇప్పటివరకు ఆర్డర్లు ఇవ్వలేదని వెంటనే అందజేయాలని కమిషనర్ సిటీ ప్లానర్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈ ఈ లు సంతోష్ బాబు, మహేందర్, మాధవి లత, ఏ సి పి లు ఖలీల్, ప్రశాంత్, రజిత, ఎర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నర్సంపేటలో అయ్యప్ప స్వామి పల్లివేట మహోత్సవం



**నర్సంపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని క్షేత్ర బలి,ఉత్సవ బలి, పల్లివేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,సర్వసైన్యాధ్యక్షులుగా అచ్చ దయాకర్ నిర్వహించారు.శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లివేట మహోత్సవ పూజా కార్యక్రమం శబరిమలై మెల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నముద్రి గురు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఎంతో వైభవంగా ఉత్సాహంగా జరిగాయి.ఈ ార్యక్రమానికి అధిథులుగా జాతీయ ఎస్టీకమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, దేవాలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్, ట్రస్ట్ సభ్యులు,స్థల దాతలు మహారాజ పోషకులుస్థల దాతలు మహారాజ పోషకులు అన్నదాతలు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,ములుగు జిల్లా నాయకులు కృషా? వేణి,మండలాల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు, యువ మోర్చ జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు అయ్యప్ప స్వామి భక్తులు, పెద్దలు, అన్న తమ్ములు, అక్క చెల్లెళ్ళు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి జాటోత్ గణేష్

**- మల్లయ్యపల్లిలో దూసుకుపోతున్న కత్తెర గుర్తు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన జాటోత్ గణేష్ ను ఊరి పెద్దలు, గ్రామస్తులంతా కలిసి సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టారు.కాగా జాటోత్ గణేష్ కు ఎన్నికల అధికారులు కత్తెర గుర్తు కెటాయించడం జరిగింది. ప్రస్తుతం మల్లయ్యపల్లిలో జాటోత్ గణేష్ కత్తెర గుర్తు ప్రచారంలో దూసుకుపోతుంది.గ్రామ ప్రజలు జాటోత్ గణేష్ కు బ్రహ్మరథం పడుతున్నారు.అడుగడుగున జై జాటోత్ గణేష్ జైజై జాటోత్ గణేష్, గణేష్ గణేష్ కత్తెర గుర్తుకే మన ఓటు అంటున్నారు.గత ఎన్నికలలో ఒకే ఒక ఓటుతో ఓడిపోయి భంగపడ్డా భయపడకుండా జనాల్లో ఉంటూ జనం కోసం పని చేస్తున్నాడని,ఈసారి జాటోత్ గణేష్ ను పక్కా గెలుపించు కొంటామని ప్రజల్లో స్పందన వస్తోందని తెలుస్తుంది.ఈ సందర్భంగా జాటోత్ గణేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ..జనాల్లో విశేషంగా స్పందన కనిపించడంతో కొత్త ఉత్సాహం కనిపిస్తుందని, గతంలో ఒకే ఒక ఓటుతో ఓడిపోవడంతో కొంత భాధగా ఉన్న ఈ ఎన్నికలలో తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# జాతీయస్థాయి కరాటేలో ప్రతిభ కనబరిచిన విస్డం చిన్నారులు




**పర్వతగిరి,డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** సుమన్ షోటోకన్ స్పోర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో మండల కేంద్రంలోని విస్డం పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ ఘడ్,మహారాష్ట్ర నుండి విద్యార్థులు హాజరు కాగా,అకాడమీ చైర్మన్, సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. జాతీయస్థాయి పోటీలలో విస్డం పాఠశాల నుండి పది మంది స్వర? పథకం,తొమ్మిది మంది రజత పథకం, ఆరుగురు కాంస్య పథకం సాధించారు. విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మరియు డైరెక్టర్లు శ్రీనివాస్,సుధాకర్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ద ృఢమైన శరీరంలో ద ృఢమైన మనసు ఉంటుందని అన్న మహనీయుడు వివేకానంద మాటలను విద్యార్థులకు గుర్తు చేస్తూ,విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణ పెంచడానికి, ఆత్మస్థైర్యంగా నిలబడడానికి, శారీరకంగా, మానసికంగా ద ృఢంగా ఉండడానికి కరాటే దోహదపడుతుందని,కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు పాఠశాలలో కరాటే నేర్పిస్తూ,వారిని జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి క ృషి చేస్తున్నామని అన్నారు. కరాటే పోటీలలో విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ చిన్నాల కుమార్ ను పాఠశాల మేనేజ్మెంట్ ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

# ఎన్నికల ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

**హాస్టల్ పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలి**

**విద్యార్థులకు ఇబ్బందులు కలగద్దు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08 ( ప్రజాజ్యోతి) :** ఎన్నికల నిర్వహణ కి సంబందించిన ప్రతీ ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల సంఘ నియమ నిబంధన లకు అనుగుణంగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.దేవరుప్పుల, కొడకండ్ల, పాలకూర్తి మండలాలలో సోమవారం కలెక్టర్ విస్త ృతంగా పర్యటించారు. దేవరుప్పుల, కొడకండ్ల, పాలకూర్తి ఎంపీడీఓ కార్యాలయలను సందర్శించి నామినేషన్ స్ర్కూట్ ని ప్రక్రియను పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధనకు లోబడి స్ర్కూట్ ని ప్రక్రియ జరగాలన్నారు. ఎన్నికల విధులను నిర్వర్తించే అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమాలని తెలుసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్ బుక్ ను అందరికి ఇవ్వాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి పలు సూచనలను ఇచ్చారు. కొడకండ్ల మండలం లోని ఎస్. సి బాలుర, బాలికల హాస్టల్ ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేసి పరిసరాలను, వంట గదిని, బాలుర విద్యార్థుల గదులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని, తాజా కూరగాయలను, నాణ్యమైన వంట సరుకులను మాత్రమే వాడాలని సూచించారు. చలికాలం సందర్భంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లు, తహసీల్దార్ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయండి

**రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి**

**బస్వరాజుపల్లి, పరశురామ్ పల్లి, ధర్మారావుపేట, వెంకటేశ్వర్లపల్లి, జంగుపల్లి గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంలో**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 8ః**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం ఉదయం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బస్వరాజుపల్లి, పరశురామ్ పల్లి, ధర్మారావుపేట, వెంకటేశ్వర్లపల్లి, జంగుపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం పాత నాయకులు, కొత్త నాయకులు అని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీ ముమ్మరం చేసిన పోలీసులు



**చెన్నారావుపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) :**
చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున వాహనాల తనిఖీలు ముమ్మరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగింది. వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్ళవద్దని సూచించారు. స్థానిక ఎన్నికల సందర్భంగా రహదారిపై వస్తున్న ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ?ంగా తనిఖీలు చేసి వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు. హెల్మెట్ లేని ప్రయాణాలు చేయవద్దని, చలి తీవ్రత ఎక్కువ ఉండడంతో తగు జాగ్రత్తలతో కూడిన ప్రయాణం చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మాజీ మంత్రి

**ఎర్రబెల్లి దయాకర్ రావు**



**రాయపర్తి డిసెంబరు 8 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోసోమవారంస్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గిరిక స్వప్న సురేష్ 'కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించి, సమావేశం లో మాట్లాడినరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.మండల పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, మహిళలు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఉల్లాస్ -అమ్మకు అక్షరమాల- విజయవంతం



**పాలకుర్తి డిసెంబర్ 08/ ప్రజా జ్యోతి /**
మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం చంద్రశేఖర్ అధ్యక్షతన అమ్మకు అక్షరమాల కార్యక్రమమును సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉల్లాస్, టాస్ జిల్లా ఇంచార్జి మురాల శంకర్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం మన జిల్లాలో ప్రారంభమైన అమ్మకు అక్షర మాల, ఉల్లాస్,ప్రోగ్రాంను సీసీ లు, వీఓఏ లు విజయవం తము చేసి మండలాన్నిజిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపాలని తెలిపారు.జిల్లా లో నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కొసం వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని, నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా చేసే ఈ కార్యక్రమం విజయ వంతం చేయాలని, ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓబీ,వి ఓఏ లకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సిఆర్పి లచే శిక్షణను సద్వినియోగం చేసుకొని గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీసీ లు, వీఓఏ లు తమ గ్రామాలలో నిరక్షరాస్య లను సమన్వయపరిచి అక్షర కేంద్రాల ద్వారా వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అంకితభావంతో అందరూ కలిసి విజయవంతం చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలనితెలిపారు.ఈకార్యక్రమంలోసీఎంఓ నాగరాజు,సీసీలు వెంకటేశ్వర్లు,అనురాధ, యాదగిరి, శోభ, ఉమ,ఎంఎస్ ట్రెసరర్ ప్రమీల,వీఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ : పింకేశ్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08 ( ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్న రిటర్నింగ్ అధికారి%--%2 అధికారుల విధులపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, ఐఏఎస్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ముందుగానే సూక్ష్మ ప్రణాళికలు సిద్ధం చేసుకుని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు తలెత్తిన వెంటనే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఫేజ్%--%1 లోని చిల్పూర్, ఘన్‌పూర్ స్టేషన్, జాఫర్‌గఢ్, లింగాలఘన్‌పూర్, రఘునాథపల్లి మండలాలకు చెందిన ఎన్నికల విధుల అధికారులు సంబంధిత మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలకు హాజరై ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు తమ ఎలెక్షన్ డ్యూటీ ఆర్డర్, ఓటర్ ఐడీ కార్డు, మరియు ఫారం%--%14 తో సంబంధిత కేంద్రాలకు హాజరవ్వాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన వెంటనే అదే కేంద్రంలో ఓటు హక్కును వినియోగించి, సక్రమంగా సంతకం చేసిన డిక్లరేషన్‌తో పాటు బ్యాలెట్‌ను అదే రోజు అక్కడే సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మాధురి షా, డి.ఎల్.పి.ఓ. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లుగా మెరుగు రామరాజు, సురేందర్ రెడ్డి, నరసింహా మూర్తి పాల్గొని అధికారులకు శిక్షణ అందించారు.

# బమ్మెర కవి మాన్యపు భుజేందర్ కు ఘన సన్మానం

**పాలకుర్తి డిసెంబర్ 08/ ప్రజా జ్యోతి /**
మండలంలోని బొమ్మెర పోతన గ్రామానికి చెందిన కవి మాన్యపు బుజందర్ కు ఆదివారం సూర్యాపేట పట్టణంలో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి ఆధ్వర్యంలో సామాజిక కవి, శ్రీ పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థా పక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ పాల్గొని నవ సమాజ నిర్మాణానికై వెలుగు రేఖనై పల్లవిస్తాను అనే శీర్షికతో కవిత గానం చేయగా శ్రీ శ్రీ కళావేదిక నిర్వాహకులు శాలువా, తలపాగాతో సన్మానించి జ్ఞాపిక ,ప్రశంసా పత్రమును అందించినట్లు సోమవారం భుజేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ సీఈవో కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షు రాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి టీ పార్థసారథి, శ్రీహరికోటి, జిల్లా శ్రీ శ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శి మాడుగుల జార్జ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ , మహిళా ప్రధాన కార్యదర్శి నల్లగొండ జ్వాల, కార్యదర్శి శివరాత్రి వెంకన్న, విశ్రాంత ఎమ్మార్వో శ్రీమతి అరుణ్ జ్యోత, జిల్లా కన్వీనర్ అమీర్ ఖాన్, వనం మంజు భార్గవి,జిల్లా కార్యవర్గ సభ్యులు, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిలే గెలవాలిఎమ్మెల్యే కడియం శ్రీహరి

## ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి ఆగిపోతుంది

**లింగాల గణపురం, డిసెంబర్, 8 (ప్రజాజ్యోతి):** ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి కాంట్రాక్టర్లు, అధికారుల వెంటపడి కాలువలు మారమ్మత్తు చేయించి లింగాల ఘనపూరం జీడికల్ దేవుని చెరువు నింపి రామచంద్ర స్వామి పాదాలు కడగడం అదృష్టంగా భావిస్తున్నాని , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాల ఘనపూర్ మండలంలోని మాణిక్యపురం, కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడివెల్లి, నవాబ్ పేట, కుందారం, నెల్లూట్ల, లింగాల ఘనపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా, గ్రామానికి గోదావరి జలాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాణిక్యపురం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయ్ భాస్కర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. విజయ్ భాస్కర్ ను సర్పంచ్ గా గెలిపిస్తే మాణిక్యపురం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రెండో విడతలో 30ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. గ్రామం ఎవరి ద్వారా అభివృద్ధి చెందుతుందో అలోచించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి గ్రామ ప్రజలు అభివృద్ధిలో



భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళ్లెం గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులు చేసే బాధ్యత నాదని దానికి గ్రామ ప్రజలు చేయాల్సింది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏలే నిర్మల నరసింహ మూర్తి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కళ్లెం గ్రామ రైతులకు యాసంగిలో కూడా సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 45లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేసుకున్నామని, సర్పంచ్ గా నిర్మలను గెలిపిస్తే 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. కష్ట సుఖలలో అండగా ఉండే వారిని గెలిపించాలని కోరారు. గతంలో అధికారాన్ని అడ్డు పెట్టుకొని అవినీతి, దౌర్జన్యాలకు పాల్పడ్డారని అలాంటివారిని మళ్ళీ నమ్మి ఓటు వేస్తే ఊరు ఆగం అవుతుందని తెలిపారు. కావున గ్రామం అభివృద్ధి చెందాలన్న, సర్పంచ్ అందరికీ అందుబాటులో ఉండాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సంపత్ గెలిపించాలని కోరారు. సిరిపురం గ్రామంలో 40లక్షలతో సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. సిరిపురం గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిటకోరు సంపత్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి వారి ఆలయాన్ని 5కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కాలువల వెంట తిరిగి కాంట్రాక్టర్ల వెంటపడి కాలువలు మారమ్మత్తు చేయించి జీడికల్ దేవుని చెరువు నింపి గోదావరి జలాలతో రాముల వారి పాదాలు కడగడం నా అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. జీడికల్ గ్రామంలో కోటి 50లక్షలు, ఆలయంలో కోటి 20లక్షలు, మొత్తం దాదాపు 3కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో 40ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అన్నారు. జీడికల్ గ్రామాన్ని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండబోయిన రజిత రాములు ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుమలత ను సర్పంచ్ గా గెలిపిస్తే గుమ్మడివెల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా, సామజికంగా అభివృద్ధి చేసేందుకు ప్రతీ క్షణం తపన పడుతున్నారని తెలిపారు. ప్రజల కోసం కష్టపడే వ్యక్తిని ఎన్నుకుంటే ఊరు బాగుపడుతుందని తొందరపడి వేరే వాళ్లకు ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, మండల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయ గోశాలకు గడ్డి వితరణ



**కోనరావుపేట: డిసెంబర్.08(ప్రజా జ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము గోశాలకు 50 గడ్డి కట్టలు వితరణ చేశారు.కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన యాదరవేణి మహేష్ గోశాలలో ఉన్న గోవులకు ఆహారంగా ఉపయోగపడే గడ్డిని సోమవారం రోజున అందజేశారు. ఆలయ అధికారుల సమక్షంలో ఈ విరాళాన్ని అందజేసిన దాతలు, గో సేవను అత్యున్నత పుణ్యకార్యంగా భావిస్తున్నట్లు తెలిపారు.గోశాల అవసరాలను గుర్తించి ముందుకు వచ్చి సహకరిస్తున్నందుకు ఆలయ అధికారులు, సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. గో సేవలో భక్తులు చూపుతున్న సేవాభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

## .నన్ను ఆదరించండి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకే వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**1వ వార్డు అభ్యర్థి పెద్ది శ్రీపాల్ రెడ్డి**



**ఎల్కతుర్తి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామ పంచాయతీలో( బి ఆర్ ఎస్ ) పార్టీ బలపరిచిన 1వ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న పెద్ది శ్రీపాల్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడగలరని పెద్ది శ్రీపాల్ రెడ్డి ప్రజలను కోరారు. గ్రామపంచాయతీ 1వ వార్డు అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,1వ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి వార్డు మెంబర్ గా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. డ్రైనేజ్ వ్యవస్థతోపాటు పలు రోడ్లు రోడ్ల పరిశుభ్రత వీధిలైట్లు అన్ని సౌకర్యాలతో పాటు వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 1వ వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి వార్డు మెంబర్ గా ఒకసారి అవకాశం ఇచ్చి విజయం సాధించే విధంగా సహకరించాలని కోరారు. తనకు సహకరిస్తున్న వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

## శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసాకిట్ల అందజేత

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 8( ప్రజా జ్యోతి ):**

స్థానిక బోయవాడ శ్రీ చైతన్య పాఠశాల లో నాసా ప్రాజెక్టులలో పాల్గొన్న విద్యార్థులందరికీ ముఖ్యఅతిథి ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి గారి చేతుల మీదుగా నాసా కిట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి, పిల్లలు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండేలా ప్రోత్సహించిన శ్రీ చైతన్య యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ యొక్క కరీంనగర్ జోన్ లోనే 200 మంది పిల్లలు నాసా ప్రాజెక్టులలో పాల్గొంటున్నారని మరియు అన్ని జోన్లలో కూడా చాలా ఉత్సాహంగా నాసాలో పాల్గొంటున్నారని, ఇలాంటి విద్యార్థులకు శ్రీ చైతన్య యాజమాన్యం ఎప్పటికీ తోడు ఉంటుందని తెలిపారు. మరియు పాఠశాల ప్రిన్సిపల్ న్యాలకొండ పద్మజా మాట్లాడతూ శాస్త్రీయపరంగా పిల్లలు వారి యొక్క మేధాశక్తిని ఉపయోగిస్తూ మరెన్నో ప్రాజెక్టులు చేస్తూ అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎం రాజు, డీన్ విజయకృష?, నాసా ఇంచార్జ్ చంద్రకళ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ముగ్గురు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):**

ఈనెల 6, 7 రెండు రోజులపాటు సంగారెడ్డి జిల్లాలో అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు ముగ్గురు రాష్ట్రస్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలు సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారు నిర్వహించడం జరిగింది.ఇట్టి అస్మిత ఉమెన్స్ కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గురు విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. ఇద్దరు విద్యార్థినిలు జూనియర్ హార్డ్ స్టైల్ వెపన్ ఈవెంట్ విభాగంలో గంగనావేణి ప్రవళిక పాల్గొని ప్రథమ బంగారు పథకం, సబ్ జూనియర్ హార్డ్ స్టైల్ వెపన్ ఈవెంట్ విభాగంలో గజ్జెల శ్వేదిక వెండి పథకాలు సాధించి వెస్ట్ జోన్ కి సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈనెల 25 నుండి 28 తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగే వెస్ట్ జోన్ లో పాల్గొనడం జరుగుతుంది. ఇట్టి వెస్ట్ జోన్ లో 8 రాష్ట్రాలు పాల్గొంటాయి. ఇందులో సెలెక్ట్ అయిన వారు జాతీయస్థాయి ఉమెన్స్ కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. పథకాలు పొంది వెస్ట్ జోన్ కి సెలక్ట్ అయిన విద్యార్థినిలను వారికీ ట్రేనింగ్ ఇచ్చిన కోచ్ యెనగందుల శ్రీనివాస్ ను తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు జనరల్ సెక్రెటరీ మహిపాల్, ట్రెజరర్ పన్నీర్ శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్ లు అభినందించారు.